




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 28 | నవంబర్ | 2023 | పేజీలు : 10




# కెసిఆర్ చర్లపల్లి జైలుకే..

**లక్ష కోట్లకు అవినీతికి పాల్పడ్డాడు..**
**పదివేల ఎకరాల భూమిని కబ్జా**
**మరిపెడ బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**

**మరిపెడ నవంబర్28(మనం న్యూస్):** తెలంగాణ ప్రజల దశాబ్దాల కల సోనియాగాంధీ నెరవేర్చాలని నీళ్లు, నిధులు ,నియామకాల ,పేరుతో తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి దగా చేస్తున్నారని, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. కేంద్రంలో అధికారం పోయినా పర్వాలేదని 1200 మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలు ,తెలంగాణ తల్లుల కడుపుకోత చూడలేక సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రంన్నీ ఇస్తే కెసిఆర్ కుటుంబం కబంధహస్తాల్లో ఉందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించుకుంటే నిధులు, నియామకాలు, నీళ్లు, దక్కుతాయని పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి ప్రయోజనం జరిగిందన్నారు. నిధులు వారికే దక్కాయి, నియామకాల ఊసే లేదు ,నీళ్లు వారి పంట పొలాలకు దక్కాయని ఆరోపించారు. పదేళ్లుగా ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నార న్నారు. దీనికి నైతిక బాధ్యత కెసిఆర్ కుటుంబం వహించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ అని చెప్పిన కేసీఆర్ ఎక్కడ ఇచ్చారో చూపాలన్నారు. 100 తప్పులు జరిగాఇ ఈ ఇక శిశుపాలునికి పట్టిన గతి పడుతుందని వారన్నారు .రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, వారికి ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారని తెలిపారు. మరోసారి టిఆర్ఎస్ పార్టీకి 2లో..

# కన్నీళ్లు, మోసాలు, నిరుద్యోగం తప్ప
# రాష్ట్రం సాధించిందేంటి, చేసిందేంటి..?



**-నీళ్లు, నిధులు, నిధులు నియామకాలు ఎక్కడ..?**
**-డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి**
**-ప్రధాని నరేంద్ర మోడీ**

**మహబూబాబాద్, నవంబర్27(మనం ప్రతినిధి):** కన్నీళ్లు, మోసాలు, నిరుద్యోగం తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పదేళ్ళలో సాధించింది ఏమీ లేదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధాని మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాలు అన్నారు. దళితుడే ముఖ్యమంత్రి అన్నారు,దళితుడిని కనీసం దగ్గరకు రానివ్వకుండా పాలిస్తుంటే ప్రశ్నించే వారు లేరనే అహంకారంతో దళితులను మోసం చేస్తూ దళిత బంధు పేరుతో మరోమారు మోసం చేశారని మోడీ అన్నారు. ఉద్యోగాలు తెలంగాణను ఇకపై ఏలేది బీజేపీ ప్రభుత్వమేనని తెలంగాణ లో పర్యటించిన మూడు రోజుల్లో ప్రజల కోరిక కనిపించింది. ప్రజలంతా దోపిడీనీ అంతమందించాలని బీజేపీ రాష్ట్రాన్ని చూడలని కోరుకుంటున్నారని, దుష్ప్రచారాలతో బీఆర్ఎస్,కాంగ్రెస్ బీజేపీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, అన్నారు. తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం వస్తుందని సామాజిక న్యాయం అన్నారు.పెట్రోల్, డీజిల్ గ్యాస్ రేట్లపై రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ చేసిందని ఈ లెక్కలతో బీఆర్ఎస్ నాయకులకు జైలుపాలు తప్పదని మోడీ అన్నారు. ఫామ్ హౌస్ ముఖ్యమంత్రి తెలంగాణకు అవసరమా అని ఈ నెల 30న కేసీఆర్ ఓటమి పాలవుతారని అన్నారు. కేసీఆర్ అవినీతిపై ప్రజలకు బీజేపీ స్వేచ్ఛ నిస్తుందని బీఆర్ఎస్ స్కామ్ లు అన్నీ బయటపెడతామని రాష్ట్రం కోల్పోయిన అభివృద్ధిని తెచ్చుకోవాలంటే బీజేపీ కి అవకాశం ఇవ్వాలని కోరారు. హుసేన్ నాయక్ మాట్లాడుతూ... కబ్జా కోరు పేదల మృత్యువు, కావాలా అనునిత్యం ప్రజలలో ఉంటూ ప్రజాసమస్యలపై నిత్యం పోరాడే హుస్సేన్ నాయక్ కావాలా అని గలమేత్తారు. గడప గడపకు ఆశీర్వాద యాత్ర పేరుతో ప్రతీ ఇంటి సమస్య తెలిసిన వ్యక్తికి ఓటు వేస్తే అతి తక్కువ సమయంలో మీ ఎమ్మెల్యే తో మీ సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు మీ అమూల్యమైన ఓటును పువ్వు గుర్తుపై వేసి హుసేన్ నాయక్ ని గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరికపాటి మారుతినేని ధర్మారావు యాప సీతయ్య శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థులు భూక్య సంగీత జాతర నాయక్ కుంజ ధర్మానాయక్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తర్వాత ఖమ్మంలో అంత అభివృద్ధి

**15, 43, 46, 48వ డివిజన్లలో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో**



**ఖమ్మం, నవంబర్ 27(మనం బ్యూరో):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరం 15, 43, 46, 48వ డివిజన్ లలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ భారీ రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రచారం వాహనంపై నుండి ప్రజలకు పలకరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా డివిజన్ లలో పలు కూడళ్ళలో ప్రజలనుద్దేశించి వారు మాట్లాడారు. ఈ ఎన్నికలు ఖమ్మం భవిష్యత్ కి సంబందించిన ఎన్నికలు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత ఖమ్మం అంత అభివృద్ధి చెందింది. మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఖమ్మం అభివృద్ధి గురించి చాలా సందర్భాల్లో గొప్పగా చెప్పారు. మున్నేరు వరదల సమయంలో నేను రాత్రి వరకు ప్రజల మధ్య ఉండి, ముంపు లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకుని వచ్చాం. వరదల సమయంలో అంతా కష్టపడి ఒక్క ప్రాణం పోకుండా చూశాం. ముంపుకు గురైన ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశాను. ప్రతి కుటుంబానికి ఆర్థిక సాయం కింద రూ.8వేలు అందించా. నా మీద పోటీ చేసే అభ్యర్థి 40 ఏళ్ళుగా ప్రజలకు కష్టమొస్తే పలకరించిన పాపాన పోలేదు. కరోనా సమయంలో సైతం నేను ప్రజల మధ్య ఉంటూ కరోనా వచ్చిన ప్రజలను వీడలేదు. మూడోసారి హ్యాట్రిక్ విజయం అందుకుని మళ్ళీ సీఎం కెసిఆర్ అవుతున్నారు. మున్నేరు బ్రిడ్జి పై తీగల వంతెన కు నిధులు తీసుకువచ్చాను. ఇప్పుడున్న కాంగ్రెస్ అభ్యర్థి గతంలో లకారం చెరువు, గోళ్లపాడు ఛానెల్ ఆధునీకరణ ను గాలికి వదిలేసిన వ్యక్తిని గెలిపిస్తారా.. నన్ను గెలిపిస్తారా మీరే ఆలోచన చేయాలి. నేను అభివృద్ధి చేస్తే ఆయన చేసినట్లు చెప్పుకుంటున్నారు, దీనిని చూస్తుంటే మందికి పుట్టిన బిడ్డను తనకు పుట్టినట్లుగా చెప్పుకున్నట్లు ఉంది. కాంగ్రెస్ హయాంలో టిడిపి ఎమ్మెల్యేగా ఉంటే అభివృద్ధి చేశా అంటే ఎలా నమ్ముతారు. అర్ధరాత్రి అయినా అపరాత్రి అయినా అజయ్ అన్న అంటే ధైర్యం.. నేను కావాలా, స్థానికేతరుడు కావాలా ఆలోచించండి.మాకు అన్ని వర్గాల ప్రజలంతా ఆప్తులు.. నా కుటుంబ సభ్యులే. ఆయన గెలిస్తే సత్తుపల్లి, పాలేరు అభివృద్ధి చేస్తాడు.. ఖమ్మం వైపు కన్నెత్తి కూడా చూడడు. గతంలో గొంగళి పురుగులా ఉన్న ఖమ్మం నగరాన్ని, నేడు సీతాకోక చిలుక లా చేశాను. కాల్వోడ్డుకు పోతే స్మశాన వాటిక దుర్భరంగా ఉండేది, నేను వైకుంఠ ధామంలా తీర్చి దిద్దాను. కాంగ్రెస్, టీడీపీ పార్టీలు ఖమ్మం నగర అభివృద్ధినీ గాలికి వదిలేస్తే, అభివృద్ధి చేసింది నేను.కేవలం రెండు రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి, పోలింగ్ ఏజెంట్ లుగా మీరే నిర్ణయించుకోనీ, నన్ను గెలిపించండి. కాంగ్రెస్ అభ్యర్థి రహదారుల శాఖ మంత్రిగా ఉండి నిధులన్ని సత్తుపల్లి తీసుకుని వెళ్లారు. అంతకాలం మంత్రిగా ఉన్నా.. ఖమ్మం లో ఉన్న మున్నేరు బ్రిడ్జి కట్టడానికి ఆయనకి ఖమ్మం ప్రజలపై ప్రేమ లేదు. ఆయన స్థానికుడు కాదు, ఆయనను గెలిపిస్తే గెలిచిన తర్వాత కనిపించడు. ఖమ్మంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ ఆయన పాలేరు కు తరలించేందుకు ప్రయత్నం చేశారు. నేను అడ్డుపడి మార్కెట్ తరలకుండా చేశాను, ఆయన మళ్లీ గెలిచినా మార్కెట్ ను తరలిస్తారు. ఖమ్మంలో ఉన్న వ్యవస్థకు అన్ని నిర్వీర్యం చేసేందుకు ఆయన పూనుకున్నారు. 2014 లో ఆయన నా 2లో..

## ఒత్తిడికి గురి కాకుండా విధులు నిర్వర్తించాలి

**ఖమ్మం, నవంబర్ 27(మనం బ్యూరో):** ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలని శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్



అసిస్టెంట్లకు వారి విధులపై, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కె. శ్రీరామ్ తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికలలో ముఖ్యమైన ఘట్టం కౌంటింగ్ అని ఎలాంటి పొరపాట్లు జరగకుండా కౌంటింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ కొరకు కేటాయించబడిన సిబ్బంది అందరూ పూర్తి అవగాహనతో పాటు సమయస్ఫూర్తి కలిగి ఉండాలని, కౌంటింగ్ లో భాగంగా ముందుగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించాలని అన్నారు. ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని, కౌంటింగ్ కేంద్రాన్ని ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను అక్కడే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపులో భాగంగా సిబ్బంది అందరికీ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ గెలిపించండి...మరింత అభివృద్ధి చేస్తా

### 56, 40వ డివిజన్ల ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ



**ఖమ్మం, నవంబర్ 27(మనం న్యూస్):** ఖమ్మం అభ్యర్థి అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయ్ నగర్ కాలని నందు బిఆర్ఎస్ యువజన నాయకుడు బలుసు మురళి కృష్ణ ఆధ్వర్యంలో, 40వ డివిజన్ తుమ్మలగడ్డ నందు హనీఫ్ అండ్ సన్స్, మొహమ్మద్ అజీజ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. మళ్ళీ గెలిపించండి.. ఖమ్మం నగరంలో చేసిన అభివృద్ధికి నాలుగింతలు చేసి చూపిస్తానన్నారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజలకు ఆచరణ సాధ్యం కాని పథకాలు ఇస్తామని మోసపు మాటలు చెబుతోందన్నారు. ఇప్పటి వరకు మనం నష్టపోయిందే కాంగ్రెస్ పార్టీ వల్ల అని, కేసీఆర్ నాయకత్వంలో అనేక పథకాలు ఇప్పటికే అద్భుతంగా ఇస్తున్నామని అన్నారు. ఇక్కడ వచ్చేది కేసీఆర్, గెలిచేది అజయ్ అన్న.. నన్ను మళ్ళీ ఆశీర్వదించాలని కోరుతున్న. కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, కార్పొరేటర్లు పైడేపల్లి రోహిణి సత్యనారాయణ, దాదే అమృతమ్మ సతీష్, మాజీ కార్పొరేటర్ దాదే దనలక్ష్మి, హఫీజ్, హమీద్, అజీజ్, సత్యనారాయణ, దానాలకోట సురేష్, గౌస్ , షరీఫ్, నైనా మొహమ్మద్, ఫైజల్, షర్ఫుద్దిన్, యాసిన్, గోపి, ఇమ్రాన్, చోటు చంటి పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

### రాజకీయ పార్టీలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ విజ్ఞప్తి

**ఖమ్మం, నవంబర్ 27(మనం బ్యూరో):** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి, జిల్లా ఎన్నికల అధికారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30న జరిగే పోలింగ్ కు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 97.5 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేసినట్లు, 27 వేల ఓటర్ సమాచార స్లిప్పులు సంబంధిత ఓటర్లు అందుబాటులో లేక పంపిణీ కాలేదని, అట్టి వానిని రిటర్నింగ్ అధికారులకు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు. ఓటర్ సమాచార స్లిప్పు కేవలం సమాచారం కొరకు మాత్రమే నని, ఓటు వివరాలు ఆన్లైన్ లో, సంబంధిత బిఎల్ఓ ద్వారా తెలుసుకోవచని, లేకున్న ఓటు వేయవచ్చని, గుర్తింపు కార్డులు వెంట తీసుకొని, సంబంధిత పోలింగ్ కేంద్రంలో ఓటు వేయవచ్చని ఆయన అన్నారు. జిల్లాలో 235315 క్రొత్త ఎపిక్ కార్డులు సంబంధిత ఓటర్లకు అందజేసినట్లు, ఓటరు నమోదు చివరి రెండు రోజుల్లో దరఖాస్తు చేసిన 9900 మందికి ఏపిక్ కార్డులు సోమవారం అందినట్లు, వీటిని త్వరగా బట్వాడా కొరకు ఎన్నికల సంఘం బిఎల్ఓ ల ద్వారా చేయాలని అనుమతి ఇచ్చిందని, మంగళవారం లోగా రాజకీయ పార్టీల వారికి సమాచారం ఇచ్చి, పంపిణీ పూర్తిచేస్తామన్నారు. రాజకీయ పార్టీలు తమ పోలింగ్ ఏజెంట్ల జాబితా ఇవ్వాలన్నారు. పోలింగ్ ముగియు 48 గంటల ముందు, మంగళవారం సాయంత్రం నాటికి ఇతర జిల్లాలకు చెందిన వారు



వెళ్లిపోవాలన్నారు. పోస్టల్ ఓటింగ్ చేపట్టి, ఎన్నికల విధుల సిబ్బందికి ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సిసి టివి కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు. ఫిర్యాదులు ఉంటే సి విజిల్ యాప్ ద్వారా చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, డ్రై డే సందర్భంగా మంగళవారం సాయంత్రం అన్ని వైన్ షాపులు మూసిసిస్తారన్నారు. బయటి వ్యక్తులు జిల్లాలో ఉండడానికి వీలులేదన్నారు. 29 లోగా వాహనాల పాసులు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు,బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సత్యం బాబు, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, కృష్ణ ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి తిరుమల రావు, సిపిఎం పార్టీ ప్రతినిధి నున్నా నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 54, 54 డివిజన్లలో తుమ్మల రోడ్‌షో

**ఖమ్మం, నవంబర్ 27(మనం బ్యూరో):** సోమవారం ఉదయం ఖమ్మం పట్టణ టూ టౌన్ ఏరియాలో 53, 54వ డివిజన్లలో వీడియోస్ కాలనీ,గట్టయ్య సెంటర్, టిడిపి ఆఫీస్ వరకు సాగిన ర్యాలీలో స్థానిక నాయకులు మిక్కిలినేని మంజుల నరేందర్, కాంగ్రెస్ టిడిపి సీపీఐ పార్టీల నాయకులు కలిసి తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటుచేసిన ర్యాలీ లో యువకులు, మహిళలు మంగళ హారతులతో డప్పు కోలాటాల నడుమ మాజీ మంత్రివర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకి స్వాగతం పలికారు. ర్యాలీ అనంతరం కార్నర్ మీటింగ్లలో తుమ్మల మాట్లాడుతూ మాట తప్పకుండా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. ముగ్గురు ప్రదానులున్న కుటుంబం లో పుట్టిన రాహుల్ గాంధీ దేశ సమైక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారుతెలంగాణ లో కాంగ్రెస్ గెలుపు దేశ రాజకీయాల్లో కీలకం కానుందన్నారు. ఖమ్మం లో ఆంబులెన్స్ ల్లో డబ్బు కట్టలు తరలిస్తున్నారని, ఇక్కడి అరాచక అవినీతి పాలన తరమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోట్ల నాగేశ్వరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ , మిక్కిలినెని నరేంద్ర, కార్పొరేటర్ రఫీదా బేగం ముస్తఫా, టిడిపి నాయకులు నల్లమల్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తర్వాత ఖమ్మంలో..

(మొదటి పేజీ తరువాయి)

మీద పోటీ చేస్తే ప్రజలు నన్ను గెలిపించారు, మరోసారి ఆయనను ఓడించాలి. రాబోయేది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే, నాకు కీలక బాధ్యతలు అప్పగించారు. మొదటి ఈవిఎం లో మొదటి స్థానంలో ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి. ఖమ్మం నగరాన్ని రెట్టింపు అభివృద్ధి చేస్తా, కొంత పని మిగిలి ఉంది దానిని పూర్తి చేసేందుకు మరోసారి అవకాశం ఇవ్వండి. ఈవిఎం లు మూడు ఉన్నాయి.. మొదటి మిషన్ లో మొదటి స్థానంలో ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నా.

**పువ్వాడ నగర్ లో రోడ్ షో**

రఘునాధపాలెం మండలం పువ్వాడ నగర్ లో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో లో పాల్గొన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ నా ఇల్లు... గతంలో వీరంతా ఖమ్మం నగరంలో గుడిసెలు వేసుకుని నివాసం అంటే వాళ్ళను నిర్దాక్ష్యణంగా అక్కడ నుండి వెళ్ళగొట్టారు. అప్పుడు ఎమ్మెల్యే గా ఉన్న ఇదే తుమ్మల పేదల పై అహంకారంగా వ్యవహరించి ప్రతాపం చూపించారు. నేను ఎమ్మెల్యేగా అయినాక పేదలందరికీ ఇక్కడ పట్టాలు ఇచ్చి నివాసం ఎర్పాటు చేసా.. మా అన్న పేరు మీద గ్రామ పంచాయతీ చేసి అన్ని వసతులు మౌళిక సదుపాయాల కల్పించానన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతో తెలంగాణవచ్చింది. కెసిఆర్ లేకుంటే ఇప్పటికీ ఉమ్మడి పాలనలో ఇంకా మనం మగ్గే వాళ్ళం. కాంగ్రెస్ పార్టీ హయాంలో వాళ్ళు ఇచ్చిన పింఛన్ ఎంత..? ఒకసారి గుర్తు చేస్తున్న.. కేవలం రూ.200 రూపాయలే.. మన సీఎం కేసీఆర్ ఇస్తున్నది రూ.2016 రూపాయలన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ ను శాస్వతంగా ఇంటికి పంపాలని, కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కెసిఆర్ చర్లపల్లి జైలుకే..

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఇస్తే మీ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండదని వారంతా అడవిలోకి వెళ్లి తుపాకులు పట్టి నాయకులపై దండిస్తే పరిస్థితి దాపరిస్తుందని వారన్నారు. 1200 మంది యువకులు ప్రాణ త్యాగాలు చేస్తే భోగభాగ్యాలు అనుభవిస్తున్నది కేసీఆర్ కుటుంబం అని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాల్సిన ముఖ్యమంత్రి సచివాలయానికి రాకుండానే ఫామ్ హౌస్ లో ఉంటూ ఎందుకు జీవితం గడుపుతున్నారని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ నమ్ముకున్నది మద్యం మత్తు డబ్బు పంపిణీ నమ్ముకున్నారని, ఇలాంటి మత్తులో ప్రజలు మునగ వద్దని, గడిల దొరల పాలనను బొంద పెట్టాలన్నారు .యువ వికాస్ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇవ్వడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడం, వృద్ధులకు ,ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు, వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో దోపిడి ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వం కోసం కాంగ్రెస్ ని గెలిపించాలని వారు కోరారు.

మరిపెడ మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా చేస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులకు రైతుబంధు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్లు బి ఆర్ఎస్ పాలన లో అభివృద్ధి కుంటుపడిందం న్నారు .రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించే బాధ్యత నా దన్నారు. ఈ బహిరంగ సభలో మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బానోతు రాదా, యుగంధర్ రెడ్డి మెరుగు సత్యనారాయణ, విజయ మోహన్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, భరత్చందర్ రెడ్డి, నెహ్రూనాయక్ ,విజయ సారథి, ఎన్. సుధాకర్ రెడ్డి పి. రఘువీరారెడ్డి, కాలం రవీందర్ రెడ్డి, అంబరీష, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించండి



**కూసుమంచి, నవంబర్ 27 ( మనం న్యూస్ )** : సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పాలేరు నియోజకవర్గ నాయకులు బండెల వెంకయ్య,కూసుమంచిలో జరిగిన ఎన్నికల మీటింగులో మాట్లాడుతూ, పైన పేర్కొన్న పార్టీలనుఓడించాలని ఓటర్లకు పిలుపు ఇచ్చారు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎన్నికలలో తనను గెలిపిస్తే, ప్రతి సంవత్సరము విద్యార్థులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని , నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని వాగ్దానం చేసింది. స్వాతంత్రయం వచ్చిన దగ్గర నుండి పబ్లిక్ రంగాన్ని, ప్రైవేటు రంగాన్ని సమానంగా అభివృద్ధి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఉంటే మోడీ దేశంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులైన అంబానీ, అదానిలకు కట్టబెట్టాడు , ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలలో ఆయన కొంగ జపం చేస్తున్నాడు, అంతేకాక దేశంలో మేధావులు, సామాజికవేత్తలు, ప్రజా సంఘాల నాయకులు, నిరుద్యోగులు, పాత్రికేయులను సైతం అక్రమ కేసుల్లో ఇరికించి దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారు. ప్రశ్నించిన వారిని ఆర్ఎస్ఎస్ మూకలతో, వారిపై దాడులు దౌర్జన్యాలు బుల్డోజర్లతో ప్రశ్నించిన వారి ఇండ్లను కూల్చి వేస్తున్నారు ఇది అత్యంత హేయమైన చర్య. అదేవిధంగా. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకులు కొనలేక పేద మధ్యతరగతి జీవితాలు అతలాకుతలమవుతున్నాయి. నిరుపేదలైన వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలి. నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలందరికీ అందించాలి. అర్హులందరికీ ఆసరా పెన్షన్లు ఇవ్వాలి. గతంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారు. కాబట్టి బిజెపిని, బీ టీం గా వ్యవహరిస్తున్న టిఆర్ఎస్ని , సి టీం గా వ్యవహరిస్తున్న ఎంఐఎంని ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు బంధాల వెంకయ్య, ఆర్ శివలింగం ,మచ్చు నాయక్ పాల్గొన్నారు.

# ఎన్నికలు లేని వ్యవస్థను మనం ఊహించగలమా

## బిజెపి అధికారంలోకి వస్తే భవిష్యత్తులో జరిగేది అదే ప్రజాస్వామ్యం బ్రతకాలంటే సిపిఎంఅభ్యర్థులను గెలిపించండి తమ్మినేని గెలుపు పేద ప్రజలకు హక్కులను కాపాడుతుంది




**కూసుమంచి, నవంబర్ 27 ( మనం న్యూస్ )** :భారతదేశంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే భవిష్యత్తులో దేశంలో ఎన్నికలు లేని వ్యవస్థను తేవాలని కుట్ర పన్నుతుందని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ తెలిపారు ,పాలేరు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం గెలుపు కోసం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో మతోన్మాదం రోజురోజుకీ పెరిగిపోతుందని, ప్రజాస్వామ్యం నశిస్తుందని, ఆదాని, అంబానీలకు ఈ దేశాన్ని దోచిపెడుతున్నారని, పేద ప్రజలు మరింత నిరుపేదలుగా మారుతున్నారని తెలిపారు, ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో, బిజెపి ప్రభుత్వం ,బిజెపి కేంద్ర నాయకత్వం ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు, దేశ సంపదను మొత్తం కూడా కొల్లగొడుతున్నారని అన్నారు, రానున్న రోజుల్లో భారతదేశంలో ఉన్నటువంటి కమ్యూనిస్టు పార్టీలను ఏకం కావాలని పిలుపునిచ్చారు, ఎట్టి పరిస్థితుల్లోనూ బిజెపి అధికారంలోకి రానేకూడదని హెచ్చరించారు, ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని, సిపిఎం పార్టీ అభ్యర్థులు లేని దగ్గర, మతోన్మాద బిజెపికి వ్యతిరేకం ఉన్నటువంటి సెక్యులర్ పార్టీలకు, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని తెలిపారు, భారతదేశంలో పేద ప్రజల కోసం, కమ్యూనిస్టు పార్టీ సిపిఎం అనేక పోరాటాలు చేసి, అనేక చట్టాలు తెచ్చిపెట్టిందని అన్నారు, ఇప్పుడున్న ప్రభుత్వాలు ప్రజలకు ఉపయోగ%శీ% అయినటువంటి చట్టాలను తుంగలో తొక్కి, నల్ల చట్టాలు తెచ్చి ప్రజాస్వామ్యాన్ని ప్రజలను అణచివేస్తున్నారని విమర్శించారు,పాలేరు సిపిఎం అభ్యర్థి తమ్మినేని మాట్లాడుతూ సిపిఎం పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో, పార్లమెంటులో, అసెంబ్లీలో తమ యొక్క వానిని వినిపించి ప్రభుత్వాల మెడలు వంచి, ఉపాధి చట్టాన్ని తెచ్చిందని తెలిపారు, ప్రస్తుతం తెచ్చినటువంటి నీటి వనరులు ,ప్రాజెక్టులు ,కాలువలు, దుమ్ముగూడెం, సీతారామ ,భక్త రామదాసు, లాంటి నీటి వనరులు మొత్తం కూడా సిపిఎం పార్టీ పోరాటాల ఫలితంగానే ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు, సిపిఎం పార్టీకి గెలుపు ఓటమి సహజమని, గెలిచిన పొంగేది లేదు, కుంగేది లేదని తమ్మినేని అన్నారు ,ఈనెల 30వ తారీఖు నాడు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నా గుర్తు అయినటువంటి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులకు పిలుపునిచ్చారు , ఈ బహిరంగ సభకు సిపిఎం మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి అధ్యక్షత వహించగా, పార్టీ రాష్ట్ర నాయకులు బి వెంకట్ ,నున్న నాగేశ్వరరావు, బొగ్గవేటి సరళ, జిల్లా నాయకులు బండి రమేష్, ఐవి రమణారావు, కొమ్ము శీను మల్లెల సను మంతరావు, బిక్కసాని గంగాధర్, తోటకూరి రాజశేఖర్ ,కొమ్ము శ్రీను ,జియావుద్దీన్, చిట్టూరి వెంకటేశ్వర్లు ,ఎస్ కృష్ణయ్య, తాళ్లూరి వెంకటేశ్వర్లు, తాళ్లూరి అనిత, గన్యా గన్యా నాయక్, ఉల్లోజ్ కర్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.



# నరసింహులగూడెం బిఆర్ఎస్ లో 20 కుటుంబాల చేరిక




**కూసుమంచి , నవంబర్ 27. ( మనం న్యూస్ )** : కూసుమంచి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నర్సింహులగూడెం కి చెందిన 20 మంది యువత ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# పిరమిడ్ పార్టీని గెలిపించండి



**కూసుమంచి , నవంబర్ 27 ( మనం న్యూస్ )** : అందరిని శాఖాహారులుగా సజ్జనులుగా చేయుటకు ఈ పార్టీ ముఖ్య ఉద్దేశం అని పిరమిడ్ పార్టీ తరపున పాలేరు నియోజకవర్గం లో పోటీ చేసిన హలవతు రామారావు అన్నారు ,కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో మరణ భయం అన్నదాన్ని సంపూర్ణంగా తీసివేయడం కోసం, మహిళలకు అన్ని రంగాల్లోనూ సరి సమానం ప్రతిపత్తి కల్పించడం కోసం ,ఆర్థిక స్తోమత లేని క్రీడాకారులకు, కళాకారులకు ప్రత్యేకంగా ఆర్థిక స్తోమత కల్పించడం కోసం , ఎన్నికల్లో పోటీ చేసినానని తెలిపారు, ఆధ్యాత్మిక పార్టీ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా నిలపడం కోసం ,సుపరిపాల అందించాల్సిన మేధావులు తప్పనిసరిగా ఈ దేశానికి అవసరమని, అలాంటి మేధావులు శాఖాహారులుగా ఉన్నవారిని మాత్రమే తయారు చేసే విధంగా పిరమిడ్ పార్టీ కృషి చేస్తుందని, కనుక ప్రజలందరూ కూడా ఆధ్యాత్మిక భావనతో పిరమిడ్ పార్టీని గెలిపించాలని , నా గుర్తు అయినటువంటి టీవీ గుర్తుపై మీ అమూల్యమైన ఓట్ను వేయాలని విజ్ఞప్తి చేశారు.

# రేవంత్ రెడ్డి రోడ్ షోకు భారీగా తరలిన పిండిప్రోలు కాంగ్రెస్ శ్రేణులు



**తిరుమలాయపాలెం నవంబర్ 27 మనం న్యూస్**

తిరుమలాయపాలెం బార్డర్ లో మరిపెడ బంగ్లా మండల కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూక్య రామచంద్రనాయక్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం రేవంత్ రెడ్డి రోడ్ షోకు పిండిప్రోలు గ్రామంలో నుండి కాంగ్రెస్ శ్రేణులు మోటార్ సైకిల్ తో పిండిప్రోలు కాంగ్రెస్ నాయకులు దొడ్డ గురవయ్య చా మకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జాల నాగేశ్వరరావు టెంకటి నాగేశ్వరరావు మేకల సత్యనారాయణ చల్లా వీరభద్రం చామకూరి రమేష్, రావిండ్ల సుధాకర్ మాజీ ఉపసర్పంచ్ రావిండ్ల వెంకన్న రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల తరపున పోరాడే సిపిఐ(ఎం)కు ఓట్లు వేయండి

**- బోడేపుడి వారసుడు భూక్యా వీరభద్రంను గెలిపించండి**
**- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు**



**వైరా,నవంబర్ 27 (మనం న్యూస్ ):** ఎల్లప్పుడూ రైతులు, పేద ప్రజలు, వ్యాపారులకు అండగా ఉంటున్న సిపిఐ(ఎం)కు ఓటు వేయాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పేద ప్రజల కోసం పోరాడుతున్న బోడేపుడి వారసుడు భూక్యా వీరభద్రంను గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు కోరారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపుడి, పల్లిపాడు, ఇందిరా నగర్, పాత తండ, ఎండిఓ ఆఫీసు రోడ్, రెచర్ల బజార్, సుందరయ్య నగర్ ప్రాంతాలలో వైరా అసెంబ్లీ సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యల గురించి మాట్లాడే వారికి, ప్రభుత్వాలను నిలదీసే వారికి, అబివృద్ధి కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే వారికి ఓటు వేయాలని కోరారు. సిపిఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యేలుగా పనిచేసిన రజబలీ, బోడేపుడి, తమ్మినేని, కట్టా నీతి, నిజాయితీతో ఆదర్శవంతమైన పరిపాలన అందించారని, రైతులు, కూలీలు వ్యాపారులు, పేద ప్రజల కోసం ప్రభుత్వాలతో పోరాడి సమస్యలను పరిష్కరించే వారిని గుర్తు చేశారు. వైరా నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు గెలిపించిన ప్రజలను మోసం చేసి ఒకే కారు ఎక్కి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు గెలిచే వాళ్ళు ఎవరైనా సరే మళ్ళీ కారు ఎక్కె ప్రమాదం ఉందని తెలిపారు. భూక్యా వీరభద్రానికి పోరాట చరిత్ర ఉందని, పోడు పోరాటంలో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించినా పోరాటం ఆపలేని, వామపక్ష అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, వ్యాపారులు, ప్రజలు ఆలోచించాలని, నీతివంతమైన పరిపాలన అందించటానికి, పాలకవర్గం చేసే తప్పులను ప్రశ్నించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పోరాడి సాగునీటి ప్రాజెక్టులు సాధించిన కమ్యూనిస్టులకు ఓట్లు వేసి గెలిపిస్తే ప్రభుత్వంతో మాట్లాడి కుదరక పోతే పోట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని, స్థిరమైన అభివృద్ధి సాధిస్తామని అన్నారు. పార్టీలు పిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా ? గెలిచిన, ఓడిన సిపిఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సిపిఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. భూక్యా వీరభద్రం పార్టీ ఫిరాయించడని, ఎమ్మెల్యే గిరిని అమ్ముకోడని, ప్రలోభాలకు లొంగడని, పైరవీలు చేయడని హామీ ఇచ్చారు. చైతన్యవంతమైన వైరా ప్రజలు, వ్యాపారస్తులు ఆలోచించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేయాలని, భూక్యా వీరభద్రం ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో పేద ప్రజా గొంతుక అవుతానని, బోడేపుడి వారసుడిగా నిజాయితీగా పని చేస్తానని, ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తానని, అన్నివర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, బాజోజు రమణ, రాచబంటి బత్తిరన్న, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహనరావు, గుమ్మా నరసింహారావు, మాడపాటి మల్లికార్జున్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, దామా వెంకటేశ్వర్లు, ఏరువు నరసింహారావు, అబ్బూరి సైదులు, షేక్ జాని, తాటి ఏసు, కొత్త నాగేశ్వరరావు, సంక్రాంతి చంద్రశేఖర్, కురుగుంట్ల శ్రీనివాసరావు, ఓర్సు సీతారాములు, ఎనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, రుద్రాక్షుల నరసింహచారి, బైరవ వెంకటేశ్వర్లు, దేవబత్తిని లక్ష్మీతులసి పాల్గొన్నారు.



# ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని దేవుడి ఎదుట ప్రమాణం చేసిన సీఎల్పీ నేత భట్టి

**- కార్తీక పౌర్ణమి రోజున బోనకల్ మండలం, చొప్పకట్లపాలెం ఆంజనేయస్వామి దేవాలయంలో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చిన అఫిడవిట్ పైన సంతకం చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

**బోనకల్,నవంబర్27(మనం న్యూస్):**
"ఎన్నికల్లో గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాను. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పూర్తిగా అంకితం అవుతాను. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాను. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతాను. నిజాయితీగా నా బాధ్యతలు నిర్వహిస్తాను. అవినీతికి ఏమాత్రం తావు లేకుండా పారదర్శకంగా పనిచేస్తూ తెలంగాణ ప్రగతి కోసం కృషి చేస్తానని" సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కార్తీక పౌర్ణమి రోజున మధిర నియోజకవర్గం, బోనకల్ మండలం, చొప్పకట్లపాలెం గ్రామంలోని శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయంలో ప్రమాణం చేశారు. ప్రమాణం చేసిన అంశాలను వంద రూపాయల బాండ్ పేపర్ పై ముద్రించిన అఫిడవిట్ పై దైవ సన్నిధిలో సంతకం చేశారు. మధిర నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, పైన పేర్కొన్న విషయాలన్నింటికీ సదా కట్టుబడి ఉంటానని అఫిడవిట్ తో హామీ ఇచ్చారు.



## దమ్మాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ నుండి 20 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



**తిరుమలాయపాలెం నవంబర్ 27 న్యూస్ :** మండల లోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ మళ్లీ దశ ఉద్యమకారుడు పార్టీ మైనర్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కెసిఆర్ సేవాదళం మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ షకీల్ పాషా 4వ వార్డ్ సభ్యురాలు షేక్ రమీజా గార్లపాటి సత్యనారాయణ గార్లపాటి నాగేశ్వరరావు ఉన్నాం వెంకన్న బీరెల్లి ఉపేందర్ బి షేక్ తాజుద్దీన్ షేక్ నాగుల్ మేరా షేక్ మదర్ షేక్ బేగంబి ఎస్.కె మదర్ సాబినబి పలువురు టిఆర్ఎస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ అధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో సోమవారం పొంగులేటి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు షేక్ షకీల్ పాషా మాట్లాడుతూ బిజెపి పార్టీ దేశంలో ముస్లింలపై క్రిస్టియన్ ల పై దళితులపై అనేక దాడులు చేసి ప్రజలను అనేక ఇబ్బందులు పెడుతున్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క తానుముక్కలైనందున ఈ రెండు పార్టీలు అంతర్గతంగా మాట్లాడుకుని ఎన్నికల బరిలో నిలిచాయని నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సోషల్ వర్కర్ వేల్పుల కిరణ్



**వైరా, నవంబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నేత మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో సోమవారం సోషల్ వర్కర్ వేల్పుల కిరణ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి ఆహ్వానిచ్చారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఉద్యోగాలు ఇవ్వలేదు.. నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. కర్ణాటక విజయం తరువాత జరుగుతున్న తెలంగాణ ఎన్నికల్లో కూడా అలాంటి ఫలితమే వస్తుందని చెప్పుకొచ్చారు. ఓట్ ఫర్ చేంజ్ అని.. మార్పు కోసమే ప్రజలు ఓటేయబోతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి బహుమతిగా ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీలను ప్రజల్లో తీసుకెళ్తామని వైరా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాలోతో రాందాస్ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. కిరణ్ రాకను మండల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ను పట్టుకున్న కరెంటును ముట్టుకున్న కేసీఆర్ మాడిపోతాడు

**– కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు, కరెంటు రాదంటున్న కెసిఆర్ వి పిచ్చికూతలు**
**– దేశంలోనే మధిరను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా**
**– బోనకల్ ఎన్నికల ప్రచారంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**



**మధిర,నవంబర్27(మనం న్యూస్):** సీఎం కేసీఆర్..కాంగ్రెస్ ను పట్టుకొని, కరెంటును ముట్టుకొని చూడు మాడి మసైపోతావని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మధిర నియోజకవర్గం బోనకల్ మండలం తూటికుంట్ల, లక్ష్మీపురం, ముష్టికుంట్ల, చొప్పకట్లల పాలెం, చిరునోముల, బోనకల్, ముజాఫర్ నగర్ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య భక్తి విక్రమార్క ఎన్నికల ప్రచారానికి మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. ఆయా గ్రామాల్లో అడుగడుగునా ప్రజలు భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారానికి ఘనంగా బ్రహ్మరథం పట్టారు. విజయోత్సవ సభలను తలపించే విధంగా భారీ ర్యాలీలు ఊరేగింపులు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్ లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు రాదు, కరెంటు ఉండదని కెసిఆర్ పిచ్చి మాటలు మాట్లాడటం మానుకోవాలన్నారు కాంగ్రెస్ ఉంటేనే కరెంటు వచ్చిందని వివరించారు.ఉచిత కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని, ఆ పేటెంట్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది అన్నట్టుగా ఉచిత కరెంటు తాను ఇస్తున్నానని కేసీఆర్ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.కేసీఆర్ అధికారంలోకి రాకముందే ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందన్నారు. అదేవిధంగా ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేయడంతో పాటు రైతులకు పావలా వడ్డీకే రుణాలు రాయితీలు పంట నష్టపరిహారం ఇచ్చామని చెప్పారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఒక్కసారైనా పంట నష్ట పరిహారం ఇచ్చిందా అని నిలదీశారు. ఇవేమీ చేయకుండా చేయని వాటిని చేసినట్టుగా చెబుతున్న గాలి మాటలు, అడ్డగోలుగా మాట్లాడటం కెసిఆర్ మానుకుంటే మంచిదన్నారు తెలంగాణ ప్రజల బతుకులు మారాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని, సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందన్నారు. తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడలేదు కానీ, పది సంవత్సరాలుగా పందికొక్కుల్లా ప్రజల సంపదను బిఆర్ఎస్ ఏలకులు పంచుకుతిన్నారని దుయ్యబట్టారు.ప్రజల సంపద మొత్తాన్ని ప్రజలకు పంచడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రకటించిందన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తామని వెల్లడించారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి నట్టుగా ... ఇంటికో ఉద్యోగం ఇస్తాన్నట్టుగా బిఆర్ఎస్ పాలకుల మాదిరిగా మోసం చేయడం కాంగ్రెస్ కు తెలియదన్నారు.రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయల కట్నంతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా 12 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు వల్లనే మధిరలో నీళ్లు పారడం వల్లనే పంటలు పండి ఐదు వేళ్ళతో అన్నం తింటున్నామని అన్నారు ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేయకున్నా, కాలువలు తీయకున్న బీడు భూములుగా ఉండి నియోజకవర్గ ప్రజలు రేగి పండ్లు, బుడమ దోసకాయలు, మొక్కజొన్న కంకులు ఏరుకొని తినే పరిస్థితి ఉండేదన్నారు. నాగార్జునసాగర్ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం వల్లనే మనకు నీళ్లు వచ్చినట్టుగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతున్నందున నిధులను మధిరకు వరదగా పారించవచ్చని వివరించారు. రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషిస్తాననీ,మధిరకు నిధులు వరదల పారిస్తాను పరిశ్రమలు తెస్తాను ఇందిరమ్మ డైరీ పెడతాను 53 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యులకు ఇందిరమ్మ డైరీలో వాటా కల్పించి వ్యాపారవేత్తలుగా తయారు చేస్తానని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తానని చెప్పారు.దేశంలోనే ఆధునిక నియోజకవర్గంగా మధిరను సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి మీ ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలన్నారు.మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూమధిర అభివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ వి గ్యారెంటీ మాటలని కేసీఆర్ వి నీళ్ల మీది మాటలని విమర్శించారు. నోటికొచ్చినట్టు అడ్డగోలుగా అబద్ధాలు మాట్లాడటానికి కేసీఆర్ ది నోరా? మున్సిపాలిటీ మోరీనా? అని ధ్వజమెత్తారు.కెసిఆర్ నాలుక తాటి మట్టన్నట్టుగా అడ్డగోలుగా అబద్ధాలే మాట్లాడుతుండని విమర్శించారు. కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం తెస్తుందని సంక్షేమం అభివృద్ధి అందిస్తుందని చెప్పారు.తెలంగాణ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఇచ్చినట్టే ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని వివరించారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం

**ఎన్ వెంకయ్య వర్ధంతి సభలో మాట్లాడుతున్న న్యూ డెమోక్రసీ నాయకులు**




**కూసుమంచి , నవంబర్ 27 ( మనం న్యూస్ ) :** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు నలగాటి వెంకయ్య నాలుగవ వర్ధంతి సభ సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కూసుమంచి మండల కార్యదర్శి కే సురేష్ అధ్యక్షతన జరిగింది. వర్ధంతి సభలో నాయకులు మాట్లాడుతూ నలగాటి వెంకయ్య చిన్నతనం నుండే విప్లవ రాజకీయాలను నమ్ముకున్నాడని, చదువుకునే రోజుల్లో పిడిఎస్యు నాయకుడుగా విద్యార్థి సమస్యలపై పోరాటమే కాకుండా కూసుమంచి కేంద్రంగా చేసుకొని జీతగాళ్ల సమ్మె మొదలుకొని రైతు కూలీల సమస్యల వరకు నిరంతరం పనిచేశాడని ఈ క్రమంలోనే దొరలకి, పెత్తందారులకి వ్యతిరేకంగా పేద ప్రజలను కూడగట్టి ఉద్యమాలు నిర్వహించాడని అన్నారు. పోలీసు నిర్బంధాలకి, చిత్రహింసలకి గురై జైలు జీవితం గడిపాడని ఏటి నీ లెక్క చేయకుండా విప్లవస్ఫూర్తితో తను బతికున్నంత కాలం ఎర్ర జెండా కోసం నిలబడ్డాడని కొనియాడారు. ఈ క్రమంలో కూసుమంచి, తురకగూడెం గ్రామాలలో చెరువు శిఖం భూములను పార్టీ నాయకత్వన సాధించి పెట్టాడని ఇప్పటికీ పేద ప్రజలు ఆ భూములను సేద్యం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో నల్లగాటి వెంకయ్య పేరుమీద ఆయన సోదరుడు నలగాటి ప్రసన్న రాజు, కుటుంబ సభ్యులు నలగాటి వీరేందర్, నల్లగాటి సురేందర్, నల్లగాటి రవీందర్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు వెంకట్రాంరెడ్డి, ఐ వెంకన్న, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మాతంగి రామ స్వామి, చెరుకుపల్లి వీరయ్య, నలగాటి వెంకయ్య జీవిత సహచరి నలగాటి కేతమ్మ, పి ఓ డబ్ల్యు నాయకురాలు కే కల్పన, పి వై ఎల్ నాయకులు నలగాటి వీరేందర్, దాట్ల నాగేశ్వరరావు, పడిశాల



## జీళ్ళచెరువులో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక..



**కూసుమంచి , నవంబర్ 27 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 5కుటుంబాలు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దెల ఉపేందర్, కాసాని వెంకన్న, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఐతగాని ప్రభాకర్, ఐ. సురేష్, అద్దంకి రవి, పెంద్ర వెంకటేశ్వర్లు, గుమ్మడెల్లి గణేష్, పెంద్ర వెంకన్న, గుమ్మడెల్లి నరేష్ తదితరులు హాజరైయ్యారు.

## వంగవీడు గ్రామంలో సిపిఎం ఇంటింటి ప్రచారం



**మధిర,నవంబర్27(మనం న్యూస్):** మధిర సిపిఎం పార్టీ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ వంగవీడు గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ సిపిఎం పార్టీ శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని మళ్ళీ అవకాశం ఇస్తే పాలడుగు భాస్కర్ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తారని అన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ అభ్యర్థులు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఎలాగైనా గెలవాలని ఆలోచిస్తున్నారని కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన వ్యక్తులు మరిన్ని డబ్బులు సంపాదించుకోవడం కోసం ప్రయత్నిస్తారు తప్ప ప్రజా అవసరాల గురించి కాదు అని అన్నారు.పదవుల కోసం డబ్బు కోసం ఎన్నికల్లో పోటీ చేసే నాయకుల్ని కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థికి ఓట్లు వేయాలని విజ్ఞప్తిచేశారు.నియోజకవర్గంలో సిపిఎం పార్టీ పట్ల అభ్యర్థి పాలడుగు భాస్కర్ పట్ల సానుకూల వాతావరణం రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాలడుగు సుధాకర్, కుక్క మోహన్, నాయుడు శ్రీరాములు, వడ్రానపు మధు, కనకపుడి శ్రీను ,మిరియాల నాగేశ్వరరావు, మరియు ఇతర సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## రాయపట్నం గ్రామంలో30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక
## మల్లు నందినివిక్రమార్క గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు



**మధిర,నవంబర్27(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు సీఎల్పీ లీడర్ మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నందినివిక్రమార్క వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు నందినివిక్రమార్క మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు అందిస్తామని అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి**
**ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**
**ఆత్మగౌరవం చంపుకోలేక కాంగ్రెస్ పార్టీని వీడిన**
**మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్**





**మనం,సత్తుపల్లి నవంబర్ 27 :** సత్తుపల్లి పట్టణం గులాబీ మయమైందని దీనితో బీఆర్ఎస్ గెలుపు ఖాయం అయిందని మెజార్టీ కోసమే మా ప్రయత్నం అని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి అన్నారు, సోమవారం సత్తుపల్లి పట్టణం పరిధిలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నుంచి స్థానిక రింగ్ సెంటర్ వరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపును ఆకాంక్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు, సత్తుపల్లి రింగ్ సెంటర్లో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథరెడ్డి మాట్లాడుతూ,గత 15 ఏళ్లగా సత్తుపల్లి అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిందని సత్తుపల్లి అభివృద్ధికి భాగస్వామిగా అవుతూ ఈ ప్రాంత ప్రజలు శ్రేయస్ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన నాకు మీ మీ అందరి అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, సత్తుపల్లి అభివృద్ధి చెందాలంటే మరోమారు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అని గెలిపించాలని సత్తుపల్లి అభివృద్ధికి తాను కూడా భాగస్వామి అవుతాను అని సత్తుపల్లి జిల్లాను సాధించి తీరుతామని హామీ ఇచ్చారు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గంలో 15 ఏళ్లగా ప్రజా సేవ చేస్తున్న నన్ను మరోమారు మీ బిడ్డగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు, సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ పొరపాటున గెలిస్తే మండలానికి ఒక ఎమ్మెల్యే గ్రామ గ్రామాన ఒక ఎమ్మెల్యే తయారై ప్రజాసేవ కుంటుపడుతుందని సత్తుపల్లి అభివృద్ధి జరగాలంటే మీకు ప్రజాసేవ చేసే నాయకుడు కావాలా మండలానికి ఒక ఎమ్మెల్యే కావాలా ఒక్కసారి ఆలోచించి, మీ అందరి ఆదరాభిమానాలను పొందిన వ్యక్తిగా 30వ తారీకు జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, అనంతరం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి 55 సంవత్సరాలు సేవలందిస్తే టికెట్ ఇవ్వకపోగా అవమానంగా ఇచ్చారని, ఆత్మగౌరవం చంపుకోలేక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీలో చేరానని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లాంటి మంచి మనిషికి ఎన్నికల్లో ప్రచారం చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానని సత్తుపల్లి అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలిపిస్తే సత్తుపల్లి అభివృది జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, అనంతరం సత్తుపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కోటి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కు టిడిపి పార్టీ మద్దతు ప్రకటించారు, టిడిపి గెలుపుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,సండ్ర అభిమానులు, బండి పార్థసారధి రెడ్డి అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,....



# పొంగులేటి శీనన్నను గెలిపించండి

- రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజాసేవల్ను పొందండి
- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలే ప్రజలకు శ్రీరామరక్ష
- పాలేరు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం
- ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ కు అండగా నిలవండి
- 3వ నెంబర్ పై మీ అమూల్యమైన ఓటు వేసి శ్రీనన్న ను గెలిపించండి
- మీడియాతో చాగంటి రవీంద్ర రెడ్డి



**కూసుమంచి, నవంబర్ 27 ( మనం న్యూస్ ) :** పాలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష లాంటివని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ముఖ్య సలహాదారుడు చాగంటి రవీంద్ర రెడ్డి అన్నారు..స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలతో కలిసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని జరుగుతున్న తీరును కార్యకర్తలతో అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ ప్రచార సర్లి గురించి తెలుసుకున్నారు ,అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ, కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం జరుగుతుందని అన్నారు.. హస్తం గుర్తు పై ఓటు వేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ గెలిపించాలని వారు కోరారు. పాలేరు నియోజకవర్గం లో ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం , నేలకొండపల్లి ,కూసుమంచి మండలాల లో కార్యకర్తలతో రెగ్యులర్గా సలహాలు సూచనలు ఇస్తూ తనకున్న పరిచయాలు మొత్తం కూడా పొంగులేటి శీనన్న గెలుపు కోసం ఉపయోగపడే విధంగా పని చేస్తున్నామన్నారు, పొంగిలేటి శీనన్నను అత్యధిక ఓట్లతో, మెజార్టీతో గెలిపించి భవిష్యత్తులో మరిన్ని ప్రజాసేవలు పొందాలని పాలేరు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు, పాలేరు అభివృద్ధి పొంగులేటి శీను అన్న తోటి కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యపడుతుందని తెలిపారు, ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలందరూ అండగా ఉండాలన్నారు, పోలింగ్ బూతుల లో ఈవీఎం పై ఉన్న మూడో గుర్తు పొంగిలేటి శీనన్న చేతి గుర్తు పై , ప్రజలందరూ ఈ నెల 30వ తారీఖు నాడు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ,ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో చేతి గుర్తుతో పాటుగా పొంగిలేటి శీనన్న ఫోటో కూడా ఉంటుంది కాబట్టి చేతి గుర్తును ఫోటోను చూసి ఎవరు కన్ఫ్యూజ్ కాకుండా గుర్తు జాగ్రత్తగా చూసి ఓట్లు వేయాలని కోరారు.

## మట్టా రాగమయి గెలుపే లక్ష్యంగా వంగాముత్యాలబంజర్ ఎంపీటీసీ



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 27 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం, సిపిఐ, వైయస్ఆర్టిపి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి అసెంబ్లీకి మహిళా అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మట్టారాగమయిని గెలుపే లక్ష్యంగా.... భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వంగాముత్యాలబంజర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్ ప్రచారం లో భాగంగా వంగా ముత్యాలబంజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సోమ్లా నాయక్ తండాలో ఇంటింటికి తిరుగుతూ... కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు పంచుతూ... నమూనా బ్యాలెట్ ను చూపించి వారి ఎన్నికల గుర్తు హస్తంపై ఓటు వేయాలని అభ్యర్థిస్తూ.... మొదటి మహిళా అభ్యర్థిగా పోటీలో నిలుచున్న డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ని హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీ తోటి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు బానోతు కృష్ణ, వార్డ్ నెంబర్ భూక్య రాజబాబు వంగా నిరంజన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు...

### పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించిన బిఆర్ఎస్ మండల నాయకులు



**మధిర,నవంబర్27(మనం న్యూస్) :**

మధిర మండలం నాగవరపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాల వారు సోమవారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ నాగవరపాడు సర్పంచ్ మోరబోయిన నాగమణి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల నాయకులు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారందరూ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బందు, లాంటి సంక్షేమ పథకాలు పాటుగా నిరంతర విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్ కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ గెలవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు,చిత్తరు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కటికల వెంకట సత్యనారాయణ రెడ్డి,మోరుబోయిన ప్రసాదు, మోరబోయిన కోటేశ్వరరావు, ఎంపీటీసీ తోక రాజరాజేశ్వరి, గ్రామశాఖ అధ్యక్షులు సుబ్బారావు, రావూరి రామారావు, జిల్లేపల్లి బాబురావు, వెల్లంకి నరసింహారావు, మోరబోయిన మురళి, జడ కాశి, జింకల ఆంజనేయులు, తోక వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 80 సీట్లతో గెలుపొంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**పాల్వంచ టౌన్, నవంబర్ 27 (మనం న్యూస్) :** పాల్వంచ పట్టణం నందు కాంగ్రెస్ పార్టీ పొంగులేటి క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చత్తీస్గడ్ పీసీసీ అధ్యక్షుడు భాస్కర్ పార్లమెంటు సభ్యుడు దీపక్ బైజు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రాన్ని అధోగతి పట్టించారని, రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 80 సీట్లతో గెలిచి అధికారంలోకి రానున్నదని కొత్తగూడెం నియోజకవర్గం నుండి సిపిఎం, కాంగ్రెస్ టిడిపి, టీజేఎస్, ప్రజాపంద పార్టీలు మద్దతిస్తున్న సిపిఐ అభ్యర్థి కూనమనేని సాంబశివరావు అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో బెల్లయ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల రంగారావు, నాగ సీతారాములు, బద్ది కిషోర్, కొత్వాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు భాగం హేమంతరావు లు పాల్గొన్నారు.

## రేగా గెలుపే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాలు పనిచేయాలి.

### తెలంగాణ దళిత రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సుధాకర్



**మణుగూరు, నవంబర్ 27 (మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గం లో టిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాలు పనిచేయాలని తెలంగాణ దళిత సమితి రాష్ట్ర అధ్యక్షుడు అప్పుల సుధాకర్ పినపాక నియోజకవర్గం పరిధిలోని ప్రజలను కోరారు. సోమవారం కొత్త కొండాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న రేగా కాంతారావు కలిసి వారి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధి కోసం రేగా కాంతారావు లాంటి డైనమిక్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. గతంలో ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని అభినందించారు. పినపాక నియోజకవర్గం లో బడుగు బలహీన వర్గాలకు, దళితులకు సరైన న్యాయం జరగాలంటే రేగా కాంతారావు లాంటి ఎమ్మెల్యే అవసరం ఎంతైనా ఉందన్నారు. గతం లో నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. నియోజకవర్గం లో రహదారుల సౌకర్యం, విద్యా వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే రేగా కాంతారావు లాంటి అభ్యర్థిని మరొకమారు గెలిపించుకోవడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ దళిత సమితి నాయకులు బాబురావు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తాత మధుకి భద్రాచలం ఏల్లలు తెలుసా...?

### గిరిజన మహిళ ఇంటిపై ఐటి దాడులు చేయిస్తారా




**భద్రాచలం, నవంబర్ 27( మనం న్యూస్) :** ఎమ్మెల్సీ తాత మధుకి భద్రాచలం నియోజకవర్గంలో ఎల్లలు తెలుసా అని ప్రశ్నించారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ పల్లెలు ఎక్కడ ఉన్నాయి? ఏ ప్రాజెక్టు ఎక్కడ ఉంది. కాలువల సంగతి, ప్రజా సమస్యలు తెలుసా అని ప్రశ్నించారు. ఏమీ తెలియని ఎమ్మెల్సీ తాత మధు భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తన రాజకీయ పరిజ్ఞానాన్ని తెలుపుతుందని అన్నారు. అర్ధరాత్రి మాజీ సర్పంచ్ ఇంటిపై ఐటి దాడులు చేయిస్తారా అని ఆగ్రహించారు. పార్టీ మారాలని లేకుంటే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరించడం తన రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనం అని అన్నారు. కార్యకర్తలను, నాయకులను ముందుగా పట్టించుకో తర్వాత కాంగ్రెస్పై విమర్శలు చేద్దువు గాని అన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాసరావు, నరేష్, తమ్మల్ల వెంకటేశ్వరరావు, అడబాల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్ ,ఎస్.కె అజీమ్, రాజారాం ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# విజయం దిశగా వీరయ్య...

### ఏజెన్సీలో అందరి నోటా ఇదే మాట

### గతం కంటే అనూహ్యంగా పెరిగిన కాంగ్రెస్ గ్రాఫ్

### ప్రతి ఇంట కాంగ్రెస్ మ్యానిఫెస్టో ముచ్చటే

### వీరయ్య గెలిస్తే మంత్రి అయ్యే ఛాన్స్ అని జోరు ప్రచారం

### నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎదురీత



**భద్రాచలం, నవంబర్ 27( మనం న్యూస్) :** భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య విజయం దాదాపు ఖాయమన్న చర్చ సర్వత్ర జరుగుతోంది. ఏ నోట విన్న ఇదే మాట వినిపిస్తోంది. ఏజెన్సీలో కాంగ్రెస్ గ్రాఫ్ విపరీతంగా పెరిగింది. కాంగ్రెస్ మేనిఫెస్టో నియోజకవర్గ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఏ ఇంట చూసినా ఆరు గ్యారెంటీల ముచ్చటే. ఇందిరమ్మ రాజ్యంలో ఇకనైనా తమ సమస్యలు గట్టెక్కితాయన్న బలమైన వాదన తెరపైకి వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుపై పొదెం దాదాపు 12వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు. భద్రాచలం కాంగ్రెస్ టికెట్ ఆనాడు ఆఖరి నిమిషంలో ఖరారు కావడంతో ఎన్నికలకు ముందు కేవలం 13 రోజుల ముందే భద్రాచలం వచ్చిన పొదెంకు ఆ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. డాక్టర్ తెల్లం వెంకట్రావుకు చుక్కలు చూపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లో పొదెందే పైచేయిగా నిలిచింది. ఈ ఐదేళ్లపాటు భద్రాచలం నియోజకవర్గం ప్రజలను అంటిపెట్టుకొని పొదెం ముందుకు సాగారు. నమ్మకానికి నిలువుటద్దంగా నిలిచారు. ఎంతమంది జెండాలు మార్చినా మూడు రంగుల జెండా విడవకుండా అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తగా నిలబడ్డారు. అందుకే ఏజెన్సీ ప్రజలకు వీరయ్య అంటే ఎంతో నమ్మకం ఏర్పడింది. గత అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక ఇక డాక్టర్ తెల్లం వెంకట్రావు తన ఆసుపత్రికే పరిమితమయ్యారు. ఏనాడూ నియోజకవర్గంలో తిరిగిన సందర్భం లేదు.సరి కదా పార్టీల మీద పార్టీలు మారారు అన్న అపవాదు తెల్లం మూట కట్టుకున్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కు వచ్చి, మళ్లీ కొద్ది రోజుల్లోనే ఎమ్మెల్యే టికెట్ కోసం మాత్రమే బిఆర్ఎస్ లో చేరారు. ఎన్నికల అప్పుడు మాత్రమే హడావుడి చేసే తెల్లంపై, ఆ పార్టీ నేతలే గుర్రు మంటున్నారు. కొందరైతే డాక్టర్ తెల్లంకు బిఆర్ఎస్ టికెట్ కేటాయింపు జీర్ణించుకోలేక పార్టీలు మారిన సందర్భాలు ఉన్నాయి. మరికొందరు తప్పనిసరి పరిస్థితుల్లో ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. పార్టీల మారే చరిత్ర ఉన్న డాక్టర్ తెల్లంకు ఈసారి నియోజకవర్గంలో బాగా వ్యతిరేక గాలి వీస్తోంది. రాజకీయ నేత లక్షణం ఒక్కటి కూడా తెల్లంలో లేదని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. దీనికి తోడు ఈ ప్రాంతంతో ముక్కు మొహం పరిచయం లేని తాత మధు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులు కావటం, నియోజకవర్గ నేతలపై ఆయన పెత్తనం కొనసాగించటం బిఆర్ఎస్ నేతలు కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. డాక్టర్ తెల్లంకు, తాత మధు కూడా సరిగా పొసగటం లేదని సమాచారం. నియోజకవర్గం వ్యాప్తంగా పొదెం హవా కొనసాగుతుండటంతో బిఆర్ఎస్ లో నిరాశ నిస్పృహలు వాటిల్లాయి. వీరయ్య గెలుపు దాదాపు ఖాయమైపోయిందన్న జోరు వార్తలు,సర్వేలతో బిఆర్ఎస్ శిబిరం ఖాళీ అయిపోతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఈసారి వీరయ్య గెలిస్తే, సీనియర్ కాంగ్రెస్ నేత కాబట్టి, అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ కనుక రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీరే ఎక్కువ మంత్రి పదవి ఖాయమన్న చర్చ జోరుగా సాగుతోంది. అదే జరిగితే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి ఇక నల్లేరుపై నడికేనని, ఈసారి ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ ని ఇక్కడ గెలిపించుకోవాలని స్థానిక ప్రజలు నిర్ణయం తీసుకోవడంతో బిఆర్ఎస్ నియోజకవర్గంలో ఎదురీదుతోంది.

# అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలి





### ప్రజలు చూపే ఆదరాభిమానాలు మరువలేనివి

### స్థానికంగా అండగా ఉండే నాయకుడిని నేనే:ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 27 (మనం ప్రతినిధి) :** కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలతో పాటు మరింతగా అభివృద్ధి కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్కు పట్టం కట్టాలని కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని నందాతండా, కొత్తగూడెం మార్కెట్, ఎదురుగడ్డ, అశోక్నగర్,శ్రీనగర్, గౌండ్ల బజార్, హరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రజలు ఆయనకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మహిళలు వనమాకు ఎదురేగి పూల వర్షం కురిపిస్తూ మంగళహారతులు పట్టి వెంట నడిచారు. పార్టీ శ్రేణులు డప్పు వాయిద్యాలు, ధూమ్ ధామ్ పాటల నడుమ స్టెప్పులేస్తూ వనమా ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా పలు ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలతో రూపుదిద్దుకున్న అనేక సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబంలో ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని పొందుతున్న వారు ఎవరో ఒకరు ఉన్నారని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కేసీఆర్ నాయకత్వంలో కృషి జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో దోహదపడుతుందని వివరించారు. ప్రధానంగా ఆసరా పెన్షన్లు పెంపు, కెసిఆర్ రైతు బీమా ఐదు లక్షలు, అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం సరఫరా, సౌభాగ్య లక్ష్మీ పథకంలో మహిళలకు రూ.3,000 చెల్లింపు, కేసీఆర్ ఆరోగ్య రక్ష కింద రూ.15 లక్షల వరకు వెసులుబాటు, గ్యాస్ సిలిండర్ 400 రుపాయలకు ఇవ్వడం వంటివి ఎంతో ఆదర్శంగా నిలవబోతున్నాయన్నారు. అదేవిధంగా రైతుబంధు సాయం 16 వేలకు పెంపు, దివ్యాంగుల పెన్షన్ 6,016కు పెంపుదల, మహిళా సమైక్యలకు సొంత భవనాలు ఏర్పాటు, అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేయడం వంటి మేనిఫెస్టోలోని అంశాలు పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో అండగా నిలుస్తాయని చెప్పారు. బీఆర్ఎస్తోనే అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. పేదల బతుకుల్లో మరింత వెలుగులు నింపాలంటే సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. ఈ ఏన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మ, జెడ్పీవైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు,ఎంపీపీ బాదావత్ శాంతి, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## హాశన్ బాయ్ ఆధ్వర్యంలో జలగం వెంకటరావు ప్రచారం



**పాల్వంచ టౌన్, నవంబర్ 27 (మనం న్యూస్) :** అయ్యప్ప నగర్ కాలనీలో పలు మైనారిటీ సోదరులను కలవడం జరిగింది అందులో భాగంగా జలగం వెంకటరావు గారి సింహం గుర్తు పై ఓటేసి గెలిపించుకుంటామని వాగ్దానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఏ రహమాన్ ఎండి సిరాజుద్దీన్ ఎస్కే సుభాని ఎస్కే శమ ఎస్.కె అబ్దుల్ జలీల్ ఎస్.కె ఇమామ్ పాల్గొనడం జరిగింది

## తెల్లం వెంకట్రావు తోనే భద్రాద్రి అభివృద్ధి చదువురాని బాలసాని నన్ను విమర్శించే స్థాయి లేదు



**భద్రాచలం నవంబర్ 27 (మనం న్యూస్) :** భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతుందని, తెల్లం వెంకట్రావ్ కి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ తాత మధు పేర్కొన్నారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు భద్రాచలం అభివృద్ధి చెందాలంటే బెల్లం వెంకట్రావ్ కి ఓటు వేసి మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెల్సీ తాతా మధు ఘాటుగా విమర్శించారు. చదువురాని బాలసాని తనను విమర్శించే స్థాయి కాదని, పాలేరులో తుమ్మల నాగేశ్వరావు ఓటమికి ప్రధాన కారకుడు బాలసాలని అని అన్నారు. తను సిపిఐ పార్టీలో పనిచేస్తూ విద్యార్థి దశ నుంచి రాజకీయాలు చేస్తున్నానని తెలిపారు. భద్రాచలం మాజీ సర్పంచ్ ని పార్టీలోకి నేనే ఆహ్వానించడం జరిగిందని ఆమెపై ఎలాంటి ఒత్తిడి చేయలేదని తెలిపారు. భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తనకు ఒక్కఅవకాశం ఇవ్వాలని తనను గెలిపిస్తే భద్రాచలంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తారని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీజనల్ సీనియర్ నాయకులు తిప్పన సిద్ధులు, తిరుపతిరావు, కృష్ణమూర్తి, రమాకాంత్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుని గెలింపించండి..

జనసంద్రమైన రఘునాథపాలెం



**కరకగూడెం, నవంబర్ 27 (మనం న్యూస్) :** ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే,పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు ని గెలిపించాలని ఓటర్లను అభ్యసించారు. కరకగూడెం మండలం లోని రఘునాథపాలెం గ్రామ పంచాయతీ సర్పంచు పోలెబోయిన నర్సింహారావు ఆధ్వర్యంలో పంచాయతీలోని వాడవాడనా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ఈవీఎం నమూనాతో ప్రచారం జోరుగా నిర్వహించారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలను ప్రజలకు వివరించారు. ఈ నెల 30తేదిన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు కారు గుర్తుకు ఓటు వేసి,అత్యధిక మెజారిటీ గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు పోలెబోయిన వెంకటేశ్వర్లు, పోలెబోయిన ముత్తయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్, పోలెబోయిన పాపారావు, అక్కినేపల్లి నిరంజన్, తాంతనిపల్లి సత్యనారాయణ పులి రాంమూర్తి, పుసునూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల "బాగును" మరిచిన బీఆర్ఎస్





**-సిఎస్ఆర్ నిధుల లెక్కలు కక్కిస్తా**

**-ఒక్క అవకాశం ఇవ్వండి లెక్కలు సరి చేస్తా**

**-బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్**

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 27 (మనం ప్రతినిధి) :** తెలంగాణ ఉద్యమ సమయంలో అక్కరకు వచ్చిన కార్మికులు తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యాక అక్కరకు రావడంలేదా అని బిఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రశ్నించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని కార్మిక ప్రాంతాలైన జీకే ఓసి,ఆర్ సి హెచ్ పి,ఏరియా వర్క్ షాపులలో కార్మికులను కలిసి ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం మొక్కవోని ఆత్మవిశ్వాసంతో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.ఉద్యమ పార్టీగా చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై కార్మికులే యుద్ధం చేసే పరిస్థితి వచ్చిందని అన్నారు.సింగరేణి కార్మికులు రక్తాన్ని చెమట చేసుకొని సంపాదనతో వచ్చిన లాభాల్లో (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) సీఎస్ఆర్ నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్,ఆయన కుమారుడు కేటీఆర్,కెసిఆర్ అల్లుడు హరీష్ రావులు వారి వారి సొంత నియోజకవర్గాలకు గద్దల్లా తరలించుకొనిపోయి ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.ఇక్కడ ప్రాతినిధ్యం వహించే నాయకులు చేతగానితనం వల్లే ఈ నిధులు సిద్దిపేట, సిరిసిల్ల, హైదరాబాద్, గజ్వేల్ ప్రాంతాలకు తరలివెళ్లాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీకటి సూర్యులుగా చెప్పుకునే సింగరేణి కార్మికుల పరిస్థితి,కార్మికుల వాడలు అస్తవ్యస్తంగా మారడానికి పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మిక వర్గం చైతన్యంతో ఒక్కసారి అధికార మార్పుడికి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గర పడిందని అన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ అన్ని వర్గాల ప్రజల సమస్యలను గొంతెత్తి చాటుతున్న బీఎస్పీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సింగరేణి అధికారులు,కార్మికులకు,వారి వారి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కార్మిక విభాగం జల్లా కన్వీనర్ సాయి, జిల్లా సహాయ కార్యదర్శి చేనిగరపు నిరంజన్ కుమార్,జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,చుంచుపల్లి మండల అధ్యక్షుడు నాని, సందేల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పాయం వెంకటేశ్వర్లు కే మాలల మద్దతు

బూర్గుల వెంకటేశ్వర్లు



**మణుగూరు, నవంబర్ 27 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ దళితుల సాధికారత, అభివృద్ధి కోసం గతంలో దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని చిత్తశుద్ధితో అమలు చేసిందని అలాంటి పార్టీ అధికారంలో ఉంటే దళితులకు మరింత మేలు జరుగుతుందన్న నమ్మకంతోనే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మాల ప్రజా సంఘాలన్నీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాయని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నాడు మణుగూరులో ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చి నిధులను పక్కదారి పట్టకుండా చట్టబద్ధత చేసిందని అంతేకాక ఎస్సీ ఎస్టీలకు ఒక కోటి రూపాయల వరకు పూచికత్తులేని రుణాలు అందించి సబ్సిడీలను వెంటనే విడుదల చేసి దళిత గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషి చేసిందని ఎస్సీ కార్పొరేషన్ను ఏర్పాటు చేసి దళితులకు నిరంతరం రుణాలను అందించిందని ఇలాంటి పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని బూర్గుల పేర్కొన్నారు.టిఆర్ఎస్ పార్టీ దళితుల కోసం ఇచ్చిన హామీలను మధ్యలో వదిలేస్తూ దళిత ముఖ్యమంత్రి మొదలు మూడెకరాల భూమి దళిత బంధు లాంటి పథకాలను ప్రచార ఆర్భాటాలుగా ఉపయోగించుకొని ఎలక్షన్ల తర్వాత వీటిని ప్రక్కన పెట్టి మరొక కొత్త పథకాన్ని తెరపైకి తెస్తారని బూర్గుల ఆరోపించారు ,ముఖ్యమంత్రి ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యంచేశారని, మాలలకు కనీసం సామాజిక భవనాన్ని కూడా కేటాయించలేదని దళిత బందును ఎలాంటి లోన్లతో సంబంధం లేకుండా రైతుబంధు మాదిరిగా సింగరేణి ఉద్యోగస్తులతో సహా అందరికీ ఇస్తామని చెప్పి మాట మార్చి అనేక నిబంధనలను చేర్చారని బూర్గుల ఆవేదన వ్యక్తం చేశారు. దళిత గిరిజనుల అభివృద్ధికి అనునిత్యం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి మాలలంతా మద్దతు తెలిపాలని కోరారు ,పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు దాసరి ఏసురత్నం, వేల్పుల నరేష్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దాసరి పార్వతి అదేవిధంగా మండల నాయకులు మెరుగు భూపతి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, కెసిఆర్ డ్రామాలను తిప్పి కొట్టండి.. బృందా కారత్

సిపిఎం భారీ ర్యాలీతో ఎరుపెక్కిన మండల కేంద్రం

**చర్ల ,నవంబర్ 27 ( మనం న్యూస్ ) :** మోదీ కెసిఆర్ లు తెరవెనుక డ్రామాలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. బహిరంగ సభకు ముఖ్య అతిథిగా బృందా కారత్ పాల్గొన్నారు.చుట్టుపక్కల గ్రామాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు,గణేష్ ఆటో యూనియన్ వారు ద్విచక్ర వాహనాలు, ఆటోలతో భారీ ర్యాలీ అంబేద్కర్ సెంటర్, తాసిల్దార్ కార్యాలయం మీదుగా గాంధీ బొమ్మ సెంటర్, బస్టాండ్ సెంటర్లో సభ ప్రాంగణం వరకు నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న బృంద కారత్ కు మహిళలు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఢిల్లీ నుండి తెలంగాణ రాష్ట్రం వరకు జరిగే రాజకీయాలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ సీఎం కేసీఆర్ లు ఇద్దరు మాటల గారడీ చేసే వాళ్లేనని అన్నారు. వారిద్దరిని ఓడించాలని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వస్తున్న నాయకులకు పేద ప్రజల కష్టాలు కనబడటం లేదా అని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలను గుప్పించిన కేసీఆర్ వాటిని తుంగలో తొక్కారని, మళ్లీ అధికారదాహంతో ముందుకు వస్తున్నారన్నారు. బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి కారం పుల్లయ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల పక్షాన ఉండి పోరాడే పార్టీ సిపిఎం అని పోడు పట్టాలు వచ్చే విధంగా కృషి చేయడమే కాక ప్రజల ప్రతి సమస్యపై స్పందించేది సిపిఎం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మీడియం బాబురావు, కేంద్ర కమిటీ సభ్యులు బి,వెంకట్,రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, కే బ్రహ్మాచారి, మండల కార్యదర్శి కారం నరేష్, మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పొడుపు కంటి సమ్మక్క, పామర్రు బాలాజీ తదితరులు పాల్గొన్నారు



# దద్దరిల్లిన బూర్గంపహాడ్ మండలం





## జై కాంగ్రెస్, జై జై పాయం ; అంటూ మండలం అంత మార్మోగిన వైనం

**బూర్గంపహాడ్, నవంబర్ 27 (మనం న్యూస్) :** మండలంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న పాయం వెంకటేశ్వర్లు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇరవెండి, మోతె, కోయగూడెం తాళ్ళ గొమ్మూరు నుంచి సారపాక, నాగినేనిప్రోలు గ్రామాల మీదుగా బూర్గంపహాడ్ మండల కేంద్రం పరిసర గ్రామాల్లో వేలాదిమంది కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రచారానికి విచ్చేస్తున్న పాయం వెంకటేశ్వర్లు ను ఘనంగా ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార బైక్ ర్యాలీ విజయవంతం కావడంతో పార్టీ నాయకుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. మండల కేంద్రంలో భారీ గజమాలతో ఉవ్వెత్తున స్వాగతం పలికిన బూర్గంపహాడ్ కాంగ్రెస్ శ్రేణులు రోడ్డు షో మొదలైన దగ్గర నుంచి రాత్రి వరకు జనం తమ ప్రియతమ నేత వెంట ఉండి జేజేలు పలుకుతూ హస్తం గుర్తుకే తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో పాయం వెంకటేశ్వర్లు ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం తో పదవి సంపాదించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు మరిచి పోయారని,ఆ పార్టీ పాలనలో ఏ వర్గ ప్రజలకు కూడా ఏ లబ్ది చేకూరలేదని విమర్శించారు. విభజించి పాలించు అన్న మాదిరిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ కు ఈసారి ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో బిఆర్ఎస్ పార్టీ అహంకారాన్ని ఖండించి వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు పెద్దపీట వేస్తుందన్నారు. యువకులంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఐ పార్టీ నాయకులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మండల ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం



**బూర్గంపహాడ్ నవంబర్ 27 (మనంన్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మిపురం గ్రామం లో గల ఐటిసి నర్సరీ గేట్ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ రైతులకు రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్లు లాంటి మరెన్నో అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు, తెలంగాణ ఏర్పడిన కొద్దికాలంలోనే; అభివృద్ధి పథంలో; ముందంజలో తెలంగాణ ఉంది అన్నారు. అలాగే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. అదేవిధంగా; కేసీఆర్ మానిఫెస్టోలో ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి వివరించడం జరిగింది. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో; ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రతి పల్లెని గుర్తించి అభివృద్ధి చేయడం జరిగింది. గోదావరి, కరోనా లాంటి కష్ట కాలంలో; రేగా కాంతారావు అండగా ఉన్నారు, ఈ నెల 30 తారీకు జరిగే ఎన్నికల్లో కారు గుర్తు కి ఓటు వేసి రేగా కాంతారావు ని భారీ మెజారిటీ తో గెలపించాలి కోరుకున్నారు, ఈ కార్యక్రమం లో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మండల అధ్యక్షులు;గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఐటిసి యూనియన్ సీనియర్ నాయకులు గోనె దారుగ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాయల నరేందర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రచారంలో దూసుకుపోతున్న ఉబ్బ సీతారాములు

**చర్ల, నవంబర్ 27 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉబ్బ సీతారాములు పోటీ చేయనున్నారు. సోమవారం మండలంలో ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన సీతారాములు తన బృందంతో మండలంలో విస్తృత;ప్రచారం నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో; భద్రాచలం నియోజక వర్గం ఏటువంటి అభివృద్ధికి నోచుకోలేదని, గిరిజనులు అధికంగా ఉన్న జిల్లా మనదని, భద్రాచలం నియోజకవర్గం లో ఆదివాసులు అధికంగా ఉన్న అభివృద్ధి అనేది అందనంత దూరంలో ఉందని, సరైన నాయకుడు నియోజకవర్గంలో లేడని ఆయన విమర్శించారు. ప్రజల సమస్యలను తెలుసుకునే నాయకుడే కరువయ్యాడని, స్వార్థంతో కూడిన నాయకులు ఇక్కడ ఉన్నారని నిస్వార్థంగా ప్రజల పక్షాన పని చేసే వారే లేరని అన్నారు. మండలంలో విద్యార్థుల చదువుల కొరకు డిగ్రీ కాలేజీ ఇక్కడ అవసరం ఉందని గత పాలకులకు దాని పట్టింపు లేదని, భద్రాచలంలో ఇంతవరకు డంపింగ్ యార్డ్ కూడా లేదు ప్రభుత్వం కనీసం స్థలం కూడా కేటాయించలేదని వాపోయారు. అలాగే సీతారామచంద్రస్వామి వారి భూములు కబ్జాలకు గురవుతున్నాయి, గుడి డెవలప్మెంట్ అనేది ఈ ప్రభుత్వం చేయలేదని గతంలో 100 కోట్లు 1000 కోట్లు ఇస్తానన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నియోజకవర్గానికి కేటాయింపు చేయలేదని విమర్శించారు. ఈ ప్రాంతం మీద ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. మన నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో అనేక తీవ్రమైన ప్రజా సమస్యలు ఉన్నాయని వీటి సమస్య సాధనకై తాను కచ్చితంగా కృషి చేస్తానని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన ఎన్నికల గుర్తు వజ్రం అని వజ్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత సామిల్ రాజు, వెన్న నరసింహారావు, కంజల పౌలు, పి రవికుమార్, సౌలం జాను, కొప్పుల ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వాడల్లో నారాయణ ప్రచారం

## సింగరేణి కాపాడుకుందాం నారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 27 (మనం ప్రతినిధి ) :** కొత్తగూడెం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాడు కొత్తగూడెంలోని రుద్రంపూర్ రామవరంలలో సిపిఐ జాతీయ నేత నారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సింగరేణి కార్మికుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ కార్మికుల పాలిటి కల్ప దేనివని అన్నారు. సింగరేణిలో నిధులను నేటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాలకు ఉపయోగిస్తూ సమస్త ఉన్న జిల్లాలలో అభివృద్ధికి పడక వేసి నిధులను దారి మళ్లిస్తున్నారని అన్నారు. కార్మికులు తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ప్రపంచం అద్భుర పోయే విధంగా పోరాటాలు నినాదాలు చేసి తెలంగాణ సాధించిన విషయం విధితమే. కానీ ఈ ముఖ్యమంత్రి ఇంతటి ఘనత సాధించిన సింగరేణి కార్మికులను పట్టించుకోకుండా వారి కుటుంబాలను రోడ్డున పడ్డ ప్రభుత్వానికి పట్టకుండా వ్యవహరించిన తీరు కార్మిక లోకానికి తీరని లోటు అన్నారు. కార్మికులకు రావలసిన లబ్ధి పూర్తిస్థాయిలో ఇవ్వకుండా ప్రతి ఆర్థిక సంవత్సరానికోసారి చర్చలు అంటూ జరిపి అటు నాయకులను ఇటు కార్మికులను అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు ఉన్నాయి. నాడు సింగరేణి సంస్థ ఎంతోమంది కుటుంబాలలో ఆనందం నింపిన సిరుల తల్లి అన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టినట్టే చేపట్టి అందులో ఎన్నో రకాల లసుకులను దాచి ఉంచి కార్మికుల పిల్లలకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు ఇవ్వలేక టిఆర్ఎస్ పార్టీ కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు.



నేడు సింగరేణి సంస్థలు ఆధిపత్యం వహిస్తున్న టీబీజీకేస్ యూనియన్ సంస్థలోని అధికారులకు ప్రభుత్వ పెద్దలకు వంటకాగుతుండటం శోచనీయమన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో కార్మికులకు ఎన్నో రకాల ప్రయోజ ప్రయోజన పథకాలను తీసుకువస్తామన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఈ రాష్ట్ర ప్రజలకు వారి బంగారు భవిష్యత్తుకు బాటలని ఆయన కొనియాడారు. మన ప్రాంతంలో నేటి వరకు కొంతమంది ఎమ్మెల్యేలుగా పదవులు అనుభవించారు గాని సింగరేణి కార్మికుల సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. ఈనెల 30న జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఎం టీజేఎస్ ప్రజాపంతా టిడిపి సిపిఐ ఎంఎల్ పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కోనమనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, సిపిఐ నాయకులు, కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గట్టు జాతర...

**కరకగూడెం నవంబర్ 27 (మనం న్యూస్):** మండల కేంద్రంలో పలు ఆలయాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకే గోదారి స్థానాలు ఆచరించి ఆలయాల్లో కార్తీకదీపం వెలిగించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కరకగూడెం మండలం సమత్ బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉన్న గట్టు జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రం నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవిలో ఉన్న సమ్మక్క సారలమ్మ గుడి వద్ద గుడి పూజారులు ఆదివాసి వంశీయులు జాతరను ఘనంగా నిర్వహించారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల నుండి ప్రజలు పెద్ద ఎత్తున జాతరకు హాజరయ్యారు ఉదయం గుడి ఆవరణంలో ఉన్న శివాలయం నాగులమ్మ గుడి వద్ద భక్తులు పాలు పోసి నైవేద్యం అందించారు. అనంతరం సార్లమా జాతర కన్నుల పండగగా నిర్వహించారు. డప్పు వాయిద్యాల మధ్య సార్లమ్మను ఊరేగింపుగా స్నానాలకు తీసుకెళ్లి తీసుకోవచ్చు కళ్యాణం నిర్వహించారు. ఈ జాతరకు భక్తులు భారీగా హాజరయ్యారు.



# సిపిఐ అభ్యర్థికి ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 27 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ – సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రాంరాజ్ తెలిపారు. కొత్తగూడెంలో సోమవారం –ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీలు పోటీ చేసే చోట పోటీ చేయకూడదని నిర్ణయించిందని ఇందుకు విరుద్ధంగా తెలంగాణ –రాష్ట్ర కార్యదర్శి సురేందర్రెడ్డి వ్యవహరిస్తున్నారని రాంరాజ్



ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించారని పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు బీఫాం ఎలా కేటాయించారని ఆయన ప్రశ్నించారు. –నేతాజీ ఆశయాలతో పనిచేస్తున్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బీ ఫాం ఒక వామపక్ష వ్యతిరేకికి కేటాయించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మీడియా –సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ పాల్గొన్నారు.